క్లుప్తంగా

బీజేపీని గద్దెదించాలి


ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న జంగయ్య

కొందుర్గు: గ్రామాల్లో నిరుపేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న బీజేపీని గద్దెదించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగయ్య కోరారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో చేపడుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించి కూలీలతో మాట్లాడారు. కూలీలకు పనికి తగిన వేతనం ఇవ్వడం లేదని, పనిదినాలను పెంచడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తేనే ఉపాధి పథకం తీరుమారుతుందని వివరించారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ, కృష్ణ, వెంకటేశ్, కృష్ణయ్య, యాదమ్మ, లలిత, లక్ష్మి, యాదయ్య పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంతత


విరాళం అందజేస్తున్న శివశంకర్‌గౌడ్

షాబాద్: ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతీ ఒక్కరికి మానసిక ప్రశాంతత లభిస్తుందని నందిగామ ఎంపీపీ ప్రియాంక శివశంకర్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని సాయిరెడ్డిగూడ మల్లన్న ఆలయ పునర్నిర్మాణానికి శివశంకర్ రూ.2లక్షలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. మారుమూల గ్రామాల్లో ఆలయాల నిర్మాణంతో భక్తిభావం పెరుగుతుందన్నారు. శివశంకర్‌గౌడ్‌ను గ్రామ ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దోనూర్ గోపాల్, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యం

మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం


పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రత్నం

చేవెళ్ల: బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం అన్నారు. మండలంలోని ఆలూరు గ్రామంలో ఆ పార్టీ కార్యాలయాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆలూరు గ్రామానికి చెందిన మైనార్టీ యువకులు ఎండీ వాహిద్, ఎండీ ఇర్ఫాన్‌లు పార్టీలో చేరటంతో వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మోదీకి మద్దతుగా ఉన్నారని తెలిపారు. ప్రజల వద్దకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించాలన్నారు. తప్పకుండా చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగురుతుందని మోదీ హవా కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కుమ్మరి కృష్ణ, తీగ మల్లారెడ్డి, సుదర్శన్, ఆంజనేయులు శేఖర్‌గౌడ్, వెంకటేశ్, కృష్ణ, రాములు, భాస్కర్, శ్రీను, మానిక్యం, రాములు శివయ్య, తదితరులు ఉన్నారు.

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

మండల విద్యుత్ ఏఈ హమునాయక్

మొయినాబాద్: విద్యుత్ ప్రమాదాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల విద్యుత్ ఏఈ హమునాయక్ అన్నారు. మండల పరిధిలోని సురంగల్ రెవెన్యూలో ఆదివారం విద్యుత్ ప్రమాదంతో కనకమామిడికి చెందిన రైతు కంచె కృష్ణ మృతి చెందిన ప్రదేశాన్ని సోమవారం విద్యుత్ అధికారులు పరిశీలించారు. వ్యవసాయ బోర్ల వద్ద ఉండే స్టార్టర్ బాక్సుల నిర్వహణ రైతులదే అన్నారు. రైతు కృష్ణ జంతువుల నుంచి పంటను రక్షించుకోవడానికి జీఐ వైర్‌ను చేను చుట్టూ వేశారని.. దాని కారణంగానే రైతుకు ప్రమాదం జరిగి ఉండొచ్చని తెలిపారు. రైతులు పంటల రక్షణకు విద్యుత్‌ను వినియోగించొద్దన్నారు. విద్యుత్ అధికారులకు సమాచారం లేకుండా ఇలాంటి చర్యలకు పాల్పడి ప్రమాదాలకు గురికావొద్దని సూచించారు.

దడ పుట్టిస్తున్న దోమలు

- షాద్‌నగర్‌లో కానరాని పారిశుధ్య మెరుగు చర్యలు
- జనాల రక్తాన్ని పీల్చుతున్న దోమలు
- రోగాల బారిన పడుతున్న ప్రజలు
- రాత్రి నిద్రపట్టక అవస్థలు


హాజిపల్లిలో రోడ్డులో గల మురుగు కుంటలో పెరిగిన గడ్డి

షాద్‌నగర్: పట్టణంలో దోమల బెడద ఎక్కువగా ఉంది. పగలు, రాత్రి అని లేకుండా స్వైర విహారం చేస్తూ.. ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్నాయి. పారిశుధ్య నిర్వహణ అంతంతమాత్రంగా ఉన్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో దోమలు విజృంభిస్తున్నాయి. ఇళ్ల తలుపులు కిటికీలు తెరిచి ఉంటే చాలు దర్జాగా ఇళ్లలోకి చేరి అడ్డంగా కుట్టి రక్తాన్ని పీల్చేస్తున్నాయి. దీంతో రోగాల బారినపడి ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నామని ప్రజలు వాపోతున్నారు. కొద్దిరోజులుగా ఉధృతి ఎక్కువైనా అధికారులు కనీస చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలం కావడంతో ప్రజలు దోమలతో మరింత ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో గాలి కోసం కిటికీలను తెరిచి ఉంచలేక.. ఆరు బయట పడుకోలేక అవస్థలు పడుతున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి దోమల నివారణ, డ్రైనేజీల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

ప్రబలుతున్న రోగాలు

ఒక్క దోమ వందల సంఖ్యలో దోమలను సృష్టిస్తుంది. దోమ కాటుతో వచ్చే రోగాలు కొన్ని సందర్భాల్లో ప్రాణాంతకరంగా మారుతున్నాయి. ఇదివరకే చాలా మంది డెంగీ, మలేరియా వంటి రోగాల బారిన పడి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు.

అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

దోమలు విపరీతంగా వ్యాపించడానికి డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. పట్టణంలోని శివారుల కాలనీల్లో అంతర్గత మురుగు కాల్వల వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే నీరు రోడ్లపైనే పారుతోంది. అదేవిధంగా ఖాళీ స్థలాల్లో మురుగు నీరు చేరి కుంటలుగా తయారవుతున్నాయి. ఈ మురుగు కుంటలు దోమలకు మంచి స్థావరాలుగా మారాయి. అదేవిధంగా ఓపెన్ నాలాల కారణంగా దోమలు వస్తున్నాయి.

ఫాగింగ్ అంతంత మాత్రమే

దోమల నివారణకు మున్సిపల్ అధికారులు సరైన చర్యలు చేపట్టడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఓపెన్ నాలాల్లో, మురుగు కుంటల వద్ద శానిటేషన్ అధికారులు దోమల నివారణ మందు పిచికారీ చేయాల్సి ఉన్నా పూర్తిస్థాయిలో ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని ఆరోణలు వినిపిస్తున్నాయి. కాలనీల్లో నామమాత్రంగా ఫాగింగ్ చేస్తున్నారు. ప్రతి కాలనీల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి దోమల నివారణకు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


శివరాం నాయక్ ఆస్పత్రి వద్ద మురుగు కాల్వ

చర్యలు చేపట్టాలి



వేసవి కాలం ప్రారంభం కావడంతో దోమల బెడద అధికమైంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఇళ్లలోకి విపరీతంగా వస్తున్నాయి. జనాల రక్తాన్ని పీలుస్తుండటంతో రోగాల బారిన పడుతున్నారు. వీటి నివారణకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలి.

– శ్రీశైలం, షాద్‌నగర్

ప్రజారోగ్యాన్ని కాపాడాలి



దోమలు విజృంభిస్తుండటంతో ప్రజలు రోగాల బారిన పడి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. మురుగు నీరు రోడ్లపై పారకుండా చర్యలు చేపట్టాలి. క్రమం తప్పకుండా కాలనీల్లో ఫాగింగ్ చేయాలి

– శివకుమార్, షాద్‌నగర్

ఇందిరమ్మ రాజ్యంలోనే సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


షాద్‌నగర్: చిల్కమర్రిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే దేశంలో ప్రజలకు న్యాయం జరుగుతుందని, ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని పెద్ద చిల్కమర్రి, చిన్న చిల్కమర్రి గ్రామాల్లో నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. ఎన్నికల్లో పాలమూరు ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని నేరేళ్ల చెరువు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ సత్యనారాయణ యాదవ్, మాజీ వార్డుసభ్యులు సువర్ణ, సుజాత, అలివేలుతో పాటుగా మరి కొందరు నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా మేళ్లగూడకు చెందిన వివిధ పార్టీల నాయకులు వేణునాయక్, సోమ్లా, తిర్మల్, శోభన్, నాగేంద్ర, రాంసింగ్, వినోద్, రాజు, శక్రు, రాజు, మనోజ్, తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

కాంగ్రెస్‌పై నమ్మకంతోనే వలసలు

కొత్తూరు: కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న నమ్మకంతోనే ఆయా పార్టీల నుంచి నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీకి చెందిన సీనియర్ నాయకుడు జే.సుదర్శన్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌తో పాటు ఆయా పార్టీలకు చెందిన పలువురు నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు జనార్దన్‌చారి, జగన్, ఆంజనేయులు, రాజశేఖర్ రెడ్డి, యాదగిరిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికల జోరు

కొందుర్గు: ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరికల జోరు కొనసాగుతోంది. ఇటీవల జిల్లేడ్ చౌదరిగూడ మండలం తూంపల్లి మాజీ సర్పంచ్‌లు కవిత, గోపాల్‌రెడ్డిలు, ముష్టిపల్లి ఆంజనేయులు, తెలంగాణ ఉద్యమకారుడు కొందుర్గు మాజీ వైస్ ఎంపీపీ మంగులాల్‌నాయక్ బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. అదేవిధంగా గుంజల్‌పహాడ్ బీఆర్‌ఎస్ యువ నాయకుడు కృష్ణ, కొందుర్గు నాయకులు చిన్న రాజుగౌడ్, ప్రవీన్‌గౌడ్, వీరన్నపేట బీజేపీ నాయకులు హరీశ్ సోమవారం బీఆర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో కాంగ్రెస్‌లో వారందరూ పార్టీ కండువా కప్పుకున్నారు. ఇంకా వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

జాతీయవాద పార్టీని అధికారంలోకి తేవాలి

భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గడిగె గజేందర్‌గౌడ్

షాబాద్: జాతీయవాద పార్టీని కేంద్రంలో అధికారంలోకి తేవాల్సిన అవసరం ఉందని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గడిగె గజేందర్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో భారతీయ కిసాన్ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రసాదించిన సర్వహక్కులు రైతులకు కూడా వర్తిస్తాయన్నారు. రాజ్యాంగాన్ని వాడుకొని తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు రైతులు ఏకతాటిపైకి రావాల్సి ఉందని సూచించారు. రైతాంగం ప్రస్తుతం రెవెన్యూ, మార్కెటింగ్, విద్యుత్ సమస్యలతో వేగిపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెటింగ్ సమస్యలను పరిష్కరించేందుకు గత ప్రభుత్వం కొంత ప్రయత్నం చేసినా మళ్లీ వెనక్కి తగ్గడం విచారకరమన్నారు. వెనక్కి తీసుకున్న చట్టాలను పునరుద్ధరించి రైతాంగానికి మేలు చేకూర్చాల్సి ఉందన్నారు. కేంద్రంలో సుస్థిరమైన జాతీయవాద ప్రభుత్వం ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆత్మవిమర్శతో ఓటు చేయాల్సి ఉందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణరెడ్డి, మండల కార్యవర్గ సభ్యుడు చంద్రబాబు, కేశవగూడ, నాగర్‌కుంట, బొబ్బిలిగామ, పోలారం, తాళ్లపల్లి, రేగడిదోస్వాడ, కేసారం, చర్లగూడ గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులున్నారు.

భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి


ఉత్సవాల్లో పాల్గొన్న జోగిని శ్యామల, నాయకులు

షాబాద్: ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాత్రి చందనవెళ్లి గ్రామంలో ఉప్పల మైసమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాలను నిర్వాహకుడు చేవెళ్ల స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బోనాల ఊరేగింపులో జోగిని శ్యామల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శులు సురేందర్ రెడ్డి, రాంరెడ్డి, మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, మల్లేశ్, నాయకులు బుచయ్య, రవికుమార్, మహేందర్‌గౌడ్, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

‘రంజిత్‌రెడ్డిపై విమర్శలు సరికాదు’


మాట్లాడుతున్న భీంభరత్, సత్యనారాయణరెడ్డి, తదితరులు

చేవెళ్ల: లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థికి లోకల్ నాన్‌లోకల్ అనే తేడా ఉండదని దేశంలో ఎక్కడి నుంచి అయినా పోటీచేసే అవకాశం ఉంటుందనే విషయం కూడా తెలియకుండా బీజేపీ మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం మాట్లాడటం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్, ఎన్నికల ఇన్‌చార్జి సత్యనారాయణరెడ్డి, అధికార ప్రతినిధి గౌరి సతీశ్‌లు అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రంజిత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం చేసిన విమర్శలను వారు ఖండించారు. దేశంలో ప్రధానిగా ఉన్న మోదీ ఏ గ్రామం ఆయన ఎక్కడ నుంచి పోటీ చేశారో అనే విషయం ముందు రత్నం తెలుసుకోవాలన్నారు. దమ్ముంటే రాజకీయంగా ప్రజల సమస్యలపై మీ నాయకుడు విశ్వేశ్వర్‌రెడ్డి ఏమి చేశారు రంజిత్‌రెడ్డి ఏమి చేశారనే దానిపై మాట్లాడాలన్నారు. చేవెళ్లలోని స్టేడియంకు ఇంద్రారెడ్డి పేరే పెట్టలేదని ఆ విషయం కూడా రత్నంకు తెలియకుండా రంజిత్‌రెడ్డి పేరు ఎలా పెడతారని ప్రశ్నించటం విడ్డూరంగా ఉందన్నారు. సొంత నిధులతో రంజిత్‌రెడ్డి స్టేడియం బాగు చేయించారన్నారు. ప్రభుత్వ స్టేడియానికి ఇంద్రారెడ్డి పేరు ఎందుకు పెడతారని వారు ప్రశ్నించారు. నాలుగు లేన్ల రోడ్డు రంజిత్‌రెడ్డి హయాంలోనే మంజూరై నిధులు విడుదల చేశారనే విషయంపై మా వద్ద ఆధారాలు ఉన్నాయని సవాల్ చేశారు. అందుబాటులో ఉండే నాయకుడు రంజిత్‌రెడ్డి అని ఆయనను విమర్శిస్తే సహించేది లేదని నాయకులు తగిన బుద్ధి చెబుతారాని హెచ్చరించారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నాడనే ప్రచారం సాగుతోంది కదా ఆయన మీ పార్టీలోకి వస్తే మీరు స్వాగతిస్తారా అని విలేకర్లు అడిగిన ప్రశ్నకు భీంభరత్ మాట్లాడుతూ.. పార్టీలో చేరికల విషయం సీఎం రేవంత్‌రెడ్డి అధిష్టానం చూసుకుంటారని వారు ఎలా చెబితే మేము అలా నడుచుకుంటామన్నారు. అలా చెబుతూనే ముందు ఎమ్మెల్యే యాదయ్య బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. సమావేశంలో నాయకులు వీరేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఆగిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బి.శ్రీనివాస్‌గౌడ్, ప్రభాకర్, పెంటారెడ్డి, శ్రీను, పెంటయ్య, రాములు, ఎస్. శ్రీనివాస్‌గౌడ్, దయాకర్, తదితరులు ఉన్నారు.

చేవెళ్లలో కాసాని గెలుపు ఖాయం


చందనవెళ్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, తదితరులు

ఎమ్మెల్యే కాలె యాదయ్య

షాబాద్: ప్రజల అండదండలతో బీఆర్‌ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని చందనవెళ్లి గ్రామంలో ఎన్నికల ఇన్‌చార్జి రాంబాబు, కాసాని జ్ఞానేశ్వర్ సతీమణి చంద్రకళ, జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి సతీమణి శాన్విరెడ్డి, కూతురు మాధవిలు ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. కారుగుర్తుకు ఓటువేసి కాసాని జ్ఞానేశ్వర్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, మాజీ సర్పంచ్‌లు కొలన్ ప్రభాకర్‌రెడ్డి, పోనమోని కేతన రమేశ్‌యాదవ్, నాయకులు కృష్ణగౌడ్, విష్ణు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

మొయినాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్లలో బీఆర్‌ఎస్ అధిక మెజార్టీతో గెలుస్తుందని ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు జయవంత్ ధీమా వ్యక్తం చేశారు. మండల పరిధిలోని చిలుకూరులో సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నర్సింహగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ జీఎస్ రాజు, మాజీ సర్పంచ్ సుధాకర్‌యాదవ్, నాయకులు తిరుపతి రెడ్డి, సుభాశ్‌గౌడ్, చెన్నయ్య, వెంకటేశ్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో మరోసారి బీజేపీదే అధికారం


చేవెళ్ల: సీపీఐ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

చేవెళ్ల: కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఎంపీపీ ఎం.విజయలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి ఎ.అనంత్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో, కాలనీల్లో సోమవారం బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నాయకులు ఇంటింటికీ తిరుగుతూ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలు ఆలోచన చేసి ఓటు వేయాలన్నారు. ప్రజలను మోసం చేసే కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌ను ఓడించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వైభవ్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, శర్వలింగం, కృష్ణాగౌడ్, ఆంజనేయులుగౌడ్, చంద్రశేఖర్, అభిలాశ్, అశోక్, ఆయా గ్రామాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు తదితరులు ఉన్నారు.

బీజేపీతోనే సుస్థిర పాలన

షాబాద్: బీజేపీని ప్రజలు ఆదరించి గెలిపిస్తే దేశంలో మరోసారి సుస్థిర పాలన అందుతుందని బీజేవైఎం స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని పటేల్‌గూడ గ్రామంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్‌తోనే నిరుపేదలకు న్యాయం


చేవెళ్ల: ఈర్లపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

చేవెళ్ల: కాంగ్రెస్ పాలనలోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని, బీజేపీ, బీఆర్‌ఎస్‌లు అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించాయని కాంగ్రెస్ పార్టీ ఈర్లపల్లి నాయకుడు వనం లక్ష్మికాంత్‌రెడ్డి, కేసారం మాజీ సర్పంచ్ కాసుల రమేశ్‌గౌడ్‌లు అన్నారు. మండలంలోని కేసారం, ఈర్లపల్లి, గొల్లగూడ గ్రామాల్లో సోమవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలను కలిసి బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలను ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. చేయి గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలోమండల, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

శ్రీరాంనగర్‌లో..

మొయినాబాద్: మండల పరిధిలోని శ్రీరాంనగర్‌లో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ నాయకులు ఇంటింటికీ తిరిగి చేయి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య


మాట్లాడుతున్న బాబయ్య, తదితరులు

షాద్‌నగర్: సీఎం రేవంత్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే పాలమూరు బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణపై సభ్యత లేకుండా మాట్లాడుతున్నారని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని ఏబీ కాంప్లెక్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అభ్యర్థి డీకే అరుణకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక సీఎం రేవంత్‌రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్‌లో ఓటమి తప్పదన్నారు. ఈ రెండు స్థానాల్లో బీజేపీ విజయం సాధిస్తుందన్న విషయాన్ని సర్వేల ద్వారా తెలుసుకున్న సీఎం మతిస్థిమితం కోల్పోయి ప్రచారాల్లో మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు బీజేపీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పాలమూరు, నాగర్‌కర్నూల్‌లో బీజేపీ విజయఢంకా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. షాద్‌నగర్‌లో డీకే అరుణకు అధిక మెజార్టీ రావడం ఖాయమన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేశ్‌గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్‌గౌడ్, నాయకులు అమడాపురం నర్సింహ, ప్రశాంత్, చెన్నయ్య, మనోహర్ పాల్గొన్నారు.

రిజర్వేషన్లు రద్దుచేసే ప్రసక్తే లేదు

రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర్

మొయినాబాద్‌రూరల్: దేశంలో బీజేపీ ప్రభుత్వం మోదీ వస్తే రిజర్వేషన్లు రద్దు అవుతాయని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విమర్శలు సరికాదని రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర్ అన్నారు. సోమవారం మండలంలోని అజీజ్‌నగర్ చౌరస్తాలో గల బీజేపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాముడిపై ఓ సభలో అద్దంకి దయాకర్ చేసిన వ్యాఖ్యలు ప్రజలకు ఎంతో ఇబ్బంది చేసేలా ఉన్నాయన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి ఆరు గ్యారంటీల పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. దేశంలో మోదీతోనే న్యాయమైన పరిపాలన సాగుతుందని ఇప్పటికే ఇతర దేశాలు భారత దేశ పరిపాలనను చూసి అభినందించిన సంగతి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరచిపోయారని పేర్కొన్నారు. ఏది ఏమైనా అద్దంకి దయాకర్ రాముడిపై చేసిన వ్యాఖ్యలను తప్పుగా తీసుకొని క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయమైన పరిపాలన కోసం బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, జిల్లా నాయకులు చిలుకూరి గోపాల్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి బంటు రాజమల్లేశ్, ఓబీసీ మండల అధ్యక్షుడు అశోక్‌యాదవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు లక్ష్మిపతి యాదవ్, యువ మోర్చా అధ్యక్షుడు శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఓబీసీ మండల ఉపాధ్యక్షుడు మహేందర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అంతంగారి చిట్టి, వినయ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.